శ్రీ వల్లభాచార్య కృత

శ్రీ మధురాష్టకమ్

శ్రీరస్తు శుభమస్తు

- భావార్థముతో -



అవిఘ్నమస్తు



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/



మధురాష్టకమ్

01. అధరం మధురం వదనం మధురం
నయనం మధురం హసితం మధురమ్।
హృదయం మధురం గమనం మధురం
మధురాధిపతే రఖిలం మధురమ్॥

శ్రీకృష్ణా! నీ పెదవులు మధురం, ముఖము మధురం, కన్నులు మధురం, నవ్వులు మధురం, హృదయం మధురం, నడక తీరు మధురం, మధురాధిపతీ! నీ సర్వం మధురం.

(మధురమైన అధరములు, మనోహరమైన వదనం, మధురమైన నేత్రములు, మధురమైన దరహాసం, మధురమైన హృదయం, మధురమైన నడక, మధురాధిపతీ! శ్రీకృష్ణా! సకలం మధుర మయము.)

02. వచనం మధురం చరితం మధురం
వసనం మధురం వలితం మధురమ్।
చలితం మధురం భ్రమితం మధురం
మధురాధిపతే రఖిలం మధురమ్॥

శ్రీ కృష్ణా! నీ పలుకులు మధురం, ప్రవర్తన మధురం, దుస్తులు మధురం, నీ భంగిమ మధురం, కదలిక మధురం, తిరుగుట మధురం, మధురాధిపతీ! నీ సర్వం మధురం.

(మధురమైన పలుకులు, మధురమైన స్వభావం, మధురమైన వస్త్రములు, మధురమైన త్రిభంగిమ మధురమైన కదలికలు, మధురమైన కల్పనలు మధురాధిపతీ! శ్రీకృష్ణా! సకలం మధుర మయము)

03. వేణుర్మధురో రేణుర్మధురః
పాణిర్మధురః పాదౌ మధురౌ।
నృత్యం మధురం సఖ్యం మధురం
మధురాధిపతే రఖిలం మధురమ్॥

శ్రీకృష్ణా! నీ వేణుగానం మధురం, పాదధూళి మధురం, చేతులు మధురం, పాదములు మధురం, నాట్యము మధురం, స్నేహము మధురం. మధురాధిపతీ! నీ సర్వం మధురం.

(మధురమైన వేణుగానం, మధురుమైన పాదధూళి, మధురమైన కరములు, మధురమైన చరణములు, మధురమైన నృత్యం, మధురమైన స్నేహం, మధురాధిపతీ! శ్రీకృష్ణా! సకలం మధుర మయము.)

04. గీతం మధురం పీతం మధురం
ముక్తం మధురం సుప్తం మధురమ్।
రూపం మధురం తిలకం మధురం
మధురాధిపతే రఖిలం మధురమ్॥

శ్రీకృష్ణా! నీ పాటలు మధురం, త్రాగుట మధురం, ముక్తం మధురం, నిద్రించుట మధురం, ఆకారం మధురం, తిలకం మధురం. మధురాధిపతీ! నీ సర్వం మధురం.

(మధురమైన గానము, మధురమైన పానము, మధురమైన ఆరగింపు, మధురమైన శయనం, మధురమైన రూపం, మధురమైన తిలకం మధురాధిపతీ! శ్రీకృష్ణా! సకలం మధుర మయము.)

05. కరణం మధురం చరణం మధురం
హరణం మధురం స్మరణం మధురమ్।
వమితం మధురం శమితం మధురం
మధురాధిపతే రఖిలం మధురమ్॥

శ్రీకృష్ణా! నీ కార్యములు మధురం, చరణాలు మధురం, పాప హరణం మధురం, స్మరణ మధురం, బాల్య చేష్టలు మధురం, మధురాధిపతీ! నీసర్వం మధురం.

(మధురమైన లీలలు, మధురమైన విజయాలు, మధురమైన చోరత్వం, మధురమైన రాసలీలలు, మధురమైన నైవేద్యం, మధురమైన కటాక్షం, మధురాధిపతీ! శ్రీకృష్ణా! సకలం మధుర మయము.)

06. గుంజా మధురా మాలా మధురా
యమునా మధురా వీచీ మధురా।
సలిలం మధురం కమలం మధురం
మధురాధిపతే రఖిలం మధురమ్॥

శ్రీకృష్ణా! నీ శబ్దరవం మధురం, పూలహారం మధురం, యమునా నది మధురం, మాటల తీరు మధురం, పారే నీరు మధురం, తామర అందం మధురం, మధురాధిపతీ! నీ సర్వం మధురం.

(మధురమైన కంఠాభరణం, మధురమైన పూలమాల, మధురమైన యమునానది, మధురమైన యమున అలలు, మధురమైన యమునా జలం, మధురమైన కమలం, మధురాధిపతీ! శ్రీకృష్ణా! సకలం మధుర మయము.)

07. గోపీ మధురా లీలా మధురా
యుక్తం మధురం భుక్తం మధురమ్॥
దృష్టం మధురం శిష్టం మధురం
మధురాధిపతే రఖిలం మధురమ్॥

శ్రీకృష్ణా! నీ గోపికల మది మధురం, చిలిపి చేష్టలు మధురం, యోగాభ్యాసం మధురం, ఆ అనుభవం మధురం, సంస్కారాలు మధురం, సదాచారాలు మధురం, మధురాధిపతీ! నీ సర్వం మధురం.

(మధురమైన గోపికలు, మధురమైన రాసక్రీడలు, మధురమైన కలయిక, మధురమైన రక్షణ, మధురమైన వీక్షణ, మధురమైన ఆదరణ, మధురాధిపతీ! శ్రీకృష్ణా! సకలం మధుర మయము.)

08. గోపా మధురా గావో మధురా
యష్టిర్మధురా సృష్టిర్మధురా।
దలితం మధురం ఫలితం మధురం
మధురాధిపతే రఖిలం మధురమ్॥

శ్రీకృష్ణా! నీ గోపబాలురు, గోవులు మధురం, నీ సృష్టి మధురం, సృష్టిపై నీ ఆధిపత్యం మధురం. మధురాధిపతీ నీ సర్వం మధురం.

(మధురమైన గోపబాలురు మధురమైన గోవులు మధురమైన గోదండము, మధురమైన సృష్టి, మధురమైన విజయాలు, మధురమైన అనుభవాలు, మధురాధిపతీ! శ్రీకృష్ణా! సకలం మధుర మయము.)

ఇతి శ్రీవల్లభాచార్యకృతం మధురాష్టకం సంపూర్ణమ్

\- - - === - - -


(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి.-944 044 9650, 994 994 1430)